# Steel Exchange India Limited

Regd. Office : D.No:1-65/K/60, Plot No:60, Abhis Hiranya, 1st Floor, Kavuri Hills, Hyderabad- 81, TS.
Phone: +91-40-23403725, 23413267, 40033501
Corp. Office : Block-A, Green City Towers, Green City, Vadlapudi , Visakhapatnam-530049, A.P
Phone: +91-891-2587175, 2749215, www.seil.co.in, E-mail : info@seil.co.in
GSTIN : 36AABCP9362L1ZX & 37AABCP9362L1ZV CIN : L74100TG1999PLC031191

**May 04, 2024**

To
The Manager,
Department of Corporate Services,
BSE Limited
P.J. Towers, Dalal Street,
Port, Mumbai – 400001

**Scrip Code: 534748/960441**

To
The Manager,
Listing Department,
National Stock Exchange of India Limited,
Exchange Plaza, Bandra Kurla Complex,
Bandra (East), Mumbai – 400051

**Scrip Code: STEELXIND**

Dear Sir/Ma'am,

**Sub:** Newspaper publications made pursuant to Regulation 30 and 47 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015- Reg.

Pursuant to Regulation 30 and 47 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, Newspaper publications on May 04, 2024 in Business Standard (English) and Eenadu (Telugu) regarding Audited financial results of the Company for the quarter and year ended March 31, 2024.

We request you to take the same on your records.

Thanking you,

For **Steel Exchange India Limited**

RAVEENDRA BABU MANNEM
Digitally signed by RAVEENDRA BABU MANNEM
Date: 2024.05.04 16:07:11 +05'30'

**Raveendra Babu M**
Company Secretary & Compliance Officer
M.No: A34409

***As Enclosed***

## STEEL EXCHANGE INDIA LIMITED

Strengthening our Planet

VIZAG PROFILES GROUP

CIN: L74100TG1999PLC031191

**Regd. Office :** Door No: 1-65/k/60, Abhis Hiranya, 1st Floor, Kavuri Hills, Hyderabad-500081

**Phone :** +91-40-2340 3725 Fax: +91-40-2341 3267

**Web :** www.seil.co.in **E-mail :** info@seil.co.in

### Extracts of Audited Financial Results for the Quarter and Year Ended 31.03.2024

(Rs. In Lakhs Except EPS)

| PARTICULARS | Quarter ended 31.3.2024 (Audited) | Quarter ended 31.3.2023 (Audited) | Quarter ended 31.12.2023 (Unaudited) | Year ended 31.03.2024 (Audited) | Year Ended 31.3.2023 (Audited) |
|---|---|---|---|---|---|
| 1. Total Income from Operations | 31215.33 | 39821.96 | 25631.63 | 108917.09 | 138832.81 |
| 2. Net Profit/(Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items #) | 1013.78 | (1207.95) | 20.94 | 127.14 | (2832.35) |
| 3. Net Profit/(Loss) for the period before tax (after Exceptional and/or extraordinary items #) | 1013.78 | (1207.95) | 20.94 | 127.14 | (2832.35) |
| 4. Net Profit/(Loss) for the period after tax (after Exceptional and/or extraordinary items #) | 1975.23 | (4260.70) | 20.94 | 1088.59 | (5885.11) |
| 5. Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (After tax)] | 1955.60 | (4258.77) | 20.94 | 1068.96 | (5883.17) |
| 6. Paidup Equity Share Capital | 11976.33 | 10396.12 | 11866.33 | 11976.33 | 10396.12 |
| 7. Reserves (excluding Revaluation Reserve) | 33362.90 | 20506.12 | 27416.30 | 33362.90 | 20506.12 |
| 8. Securities Premium Account | 34421.03 | 22411.19 | 32705.03 | 34421.03 | 22411.19 |
| 9. Net worth | 37800.00 | 23363.01 | 31743.40 | 37800.00 | 23363.01 |
| 10 Paidup Debt Capital / Outstanding Debt | 38173.69 | 29913.27 | 38352.89 | 38173.69 | 29913.27 |
| 11. Outstanding Redeemable Preference Shares | 1860.88 | 1860.88 | 1860.88 | 1860.88 | 1860.88 |
| 12. Debt Equity Ratio | 0.57 | 0.58 | 0.62 | 0.57 | 0.58 |
| 13 Earnings Per Share (of Rs. 1/- each) (for continuing and discontinued operations) - | | | | | |
| 1. Basic: | 0.17 | (0.52) | (0.00) | 0.09 | (0.71) |
| 2. Diluted: | 0.17 | (0.52) | (0.00) | 0.09 | (0.71) |
| 14. Capital Redemption Reserve | 55.04 | 55.04 | 55.04 | 55.04 | 55.04 |
| 15. Debenture Redemption Reserve | -- | -- | -- | -- | -- |
| 16. Debt Service Coverage Ratio | 1.60 | 0.56 | 1.30 | 1.04 | 0.77 |
| 17. Interest Service Coverage Ratio | 1.60 | 0.80 | 1.30 | 1.27 | 0.92 |

**Note :** The above is an extract of the detailed format of Quarterly and yearly Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing obligations and Disclosure Requirements) Regulations, 2015.The full format of the Annual Audited Financial Results is available on the Stock Exchange websites and on Company's website www.seil.co.in

By order of the Board
for **Steel Exchange India Limited**
Sd/-
**B. Satish Kumar**
Managing Director
Din: 00163676

Place : Visakhapatnam
Date : 03.05.2024

---

## NSE

Nifty50

### NATIONAL STOCK EXCHANGE OF INDIA LIMITED

CIN: U67120MH1992PLC069769

Regd. Off.: "EXCHANGE PLAZA", Plot No. C/1, G-Block, Bandra Kurla Complex, Bandra (E), Mumbai 400051, India

### Extract of Standalone and Consolidated Financial Results for the Quarter and Year ended March 31, 2024

(Rs. in Crores unless otherwise stated)

| Sr. No. | Particulars | Standalone | | | Consolidated | | |
|---|---|---|---|---|---|---|---|
| | | Quarter ended 31.03.2024 (Unaudited) | year ended 31.03.2024 (Audited) | Quarter ended 31.03.2023 (Unaudited) | Quarter ended 31.03.2024 (Unaudited) | year ended 31.03.2024 (Audited) | Quarter ended 31.03.2023 (Unaudited) |
| 1 | Total income from operations | 4,122.65 | 13,510.54 | 3,294.89 | 4,624.56 | 14,780.01 | 3,453.19 |
| 2 | Net Profit for the period (before Tax, Exceptional and/or Extraordinary items, including discontinued operations) | 2,541.99 | 8,820.64 | 2,425.35 | 3,387.90 | 11,104.70 | 2,772.60 |
| 3 | Net Profit for the period before tax (after Exceptional and/or Extraordinary items, including discontinued operations) | 2,541.99 | 8,820.64 | 2,425.35 | 3,387.90 | 11,104.70 | 2,772.60 |
| 4 | Net Profit for the period after tax (after Exceptional and/or Extraordinary items, including discontinued operations) | 1,855.92 | 6,635.31 | 1,809.64 | 2,487.84 | 8,305.74 | 2,066.88 |
| 5 | Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and other Comprehensive Income (after tax)] | 1,858.84 | 6,645.37 | 1,813.48 | 2,491.71 | 8,311.37 | 2,069.82 |
| 6 | Equity Share Capital | 49.50 | 49.50 | 49.50 | 49.50 | 49.50 | 49.50 |
| 7 | Reserves (excluding Revaluation Reserve) as shown in Audited Balance Sheet of the previous year | - | 19,312.28 | - | - | 23,924.91 | - |
| 8 | Earnings per equity share for profit from continuing and discontinued operations (FV Re. 1 each) - Basic and Diluted (Rs.) | 37.50* | 134.05 | 36.56* | 50.25* | 167.79 | 41.72* |
| | * Not annualised | | | | | | |

Note :

1 The above is an extract of the detailed format of Standalone and Consolidated Financial Result pursuant to Regulation 33 of Securities Contracts (Regulation) (Stock Exchange and Clearing Corporations) Regulations, 2018, as amended from time to time, read with Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirement) Regulations, 2015. The full format of Standalone and Consolidated Financial Results are available on our website www.nseindia.com

2 The statement of Standalone and Consolidated Financial Results have been reviewed by the Audit Committee in its meeting held on May 2, 2024 and approved by the Board of Directors in their meeting held on May 3, 2024

3 The Board of Directors of the Company in their meeting held on May 3, 2024, have recommended a dividend of 9000% (Rs. 90 per share of Re. 1 each) for the year ended March 31, 2024.

4 The Board of Directors of the Company in their meeting held on May 3, 2024, recommended issue of bonus equity shares in the proportion of 4 (four) bonus shares of Re. 1/- (Rupee one each) for every existing 1 (one) fully paid up equity shares of Re. 1 each and increase in Authorised Share Capital from Rs. 50 crores (comprising 50 crores shares of Re. 1 each) to Rs. 500 crores (comprising 500 crores shares of Re. 1 each) subject to approval of shareholders and regulators.

5 The figures for the quarter ended March 31, 2024 and March 31, 2023 are the balancing figures between audited figures in respect of full financial year and published year to date figures upto the third quarter of the respective financial year.

For and on behalf of the Board of Directors
**Ashishkumar Chauhan**
Managing Director & CEO
[DIN: 00898469]

Place : Mumbai
Date : May 03, 2024

---

## TITAN COMPANY LIMITED

**Registered Office: 3, SIPCOT Industrial Complex, Hosur - 635 126, Tamil Nadu.**

E-mail: investor@titan.co.in Website: www.titancompany.in

Tel.: +91-80-6704 7000

CIN: L74999TZ1984PLC001456

TITAN COMPANY

A TATA Enterprise

### STATEMENT OF STANDALONE AND CONSOLIDATED AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED 31st MARCH 2024

₹ in crores

| | Particulars | Standalone | | | | | Consolidated | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | 3 months ended | | | Year ended | | 3 months ended | | | Year ended | |
| | | 31-03-2024 (Audited)[6] | 31-12-2023 (Unaudited) | 31-03-2023 (Audited)[6] | 31-03-2024 (Audited) | 31-03-2023 (Audited) | 31-03-2024 (Audited)[6] | 31-12-2023 (Unaudited) | 31-03-2023 (Audited)[6] | 31-03-2024 (Audited) | 31-03-2023 (Audited) |
| 1 | Total income from operations (including other income) | **11,407** | 13,191 | 9,808 | 47,624 | 38,569 | **12,653** | 14,300 | 10,474 | 51,617 | 40,883 |
| 2 | Profit/ (loss) for the period (before tax and exceptional item) | **977** | 1,345 | 979 | 4,607 | 4,465 | **991** | 1,378 | 988 | 4,623 | 4,447 |
| 3 | Profit/ (loss) for the period before tax (after exceptional item) | **977** | 1,345 | 979 | 4,607 | 4,465 | **991** | 1,378 | 988 | 4,623 | 4,447 |
| 4 | Net profit/ (loss) for the period after tax (after exceptional item) | **786** | 1,040 | 734 | 3,544 | 3,333 | **771** | 1,053 | 736 | 3,496 | 3,274 |
| 5 | Total comprehensive income for the period (after tax) | **797** | 1,039 | 742 | 3,541 | 3,287 | **724** | 1,054 | 747 | 3,433 | 3,235 |
| 6 | Equity share capital | **89** | 89 | 89 | 89 | 89 | **89** | 89 | 89 | 89 | 89 |
| 7 | Other equity | | | | 14,368 | 11,905 | | | | 9,304 | 11,762 |
| 8 | Earnings/(loss) per equity share (of ₹1/- each) | | | | | | | | | | |
| | Basic* : | **8.87** | 11.73 | 8.27 | 39.94 | 37.54 | **8.70** | 11.91 | 8.22 | 39.40 | 36.61 |
| | Diluted* : | **8.85** | 11.72 | 8.27 | 39.92 | 37.54 | **8.69** | 11.90 | 8.22 | 39.38 | 36.61 |
| | *Not annualised | | | | | | | | | | |
| 9 | ADDITIONAL DISCLOSURES AS PER REGULATION 52(4) OF SEBI (LISITNG OBLIGATIONS AND DISCLOSURE REQUIREMENTS) REGULATIONS, 2015 | | | | | | | | | | |
| | 1. Debt Equity Ratio | 0.53 | 0.36 | 0.23 | 0.53 | 0.23 | 1.08 | 0.77 | 0.34 | 1.08 | 0.34 |
| | 2. Debt Service Coverage Ratio | 4.92 | 1.05 | 12.66 | 7.00 | 10.98 | 1.28 | 0.73 | 5.97 | 2.29 | 2.87 |
| | 3. Interest Service Coverage Ratio | 12.55 | 24.73 | 149.80 | 22.94 | 497.16 | 12.24 | 17.65 | 44.99 | 15.72 | 86.51 |
| | 4. Current Ratio | 1.70 | 1.63 | 1.80 | 1.70 | 1.80 | 1.55 | 1.52 | 1.69 | 1.55 | 1.69 |
| | 5. Long term debt to working capital ratio | 0.35 | 0 | - | 0 | - | 0.36 | 0 | - | 0 | - |
| | 6. Bad debts to accounts receivable ratio | 0.01 | - | - | 0 | - | 0.01 | - | 0 | 0 | 0 |
| | 7. Current liability ratio | 0.73 | 0.74 | 0.88 | 0.73 | 0.88 | 0.75 | 0.75 | 0.88 | 0.75 | 0.88 |
| | 8. Total debt to total assets ratio | 0.18 | 0.09 | 0.05 | 0.18 | 0.05 | 0.25 | 0.15 | 0.08 | 0.25 | 0.08 |
| | 9. Debtors turnover ratio | 10.17 | 8.86 | 11.24 | 51.07 | 55 | 12.84 | 11.37 | 15.63 | 60.38 | 65.48 |
| | 10. Operating margin (%) | 9.2% | 10.6% | 5.3% | 10.1% | 11.9% | 8.8% | 10.4% | 9.8% | 9.8% | 11.4% |
| | 11. Net profit margin (%) | 7.0% | 8.0% | 4.0% | 7.5% | 8.7% | 6.2% | 7.4% | 7.1% | 6.8% | 8.1% |
| | 12. Inventory turnover ratio | 0.55 | 0.64 | 0.51 | 2.32 | 2 | 0.53 | 0.60 | 0.49 | 2.21 | 2.01 |
| | 13. Capital redemption reserve/Debenture redemption reserve | NA | NA | NA | NA | NA | NA | NA | NA | NA | NA |
| | 14. Net worth [₹ crores] (As per section 2(57) of Companies Act, 2013) | 14,457 | 13,658 | 11,994 | 14,457 | 11,994 | 9,393 | 8,730 | 11,904 | 9,393 | 11,904 |
| | 15. The Company has not issued any secured listednon-convertible debt securities. | | | | | | | | | | |

Notes:

1. Consolidated audited financial results and the standalone audited financial results for the quarter and year ended 31st March 2024 can be viewed on the website of the Company, National Stock Exchange of India Limited (NSE) and BSE Ltd.
2. The above consolidated financial results includes results of:

Subsidiaries
CaratLane Trading Private Limited
StudioC Inc. (100% Subsidiary of CaratLane Trading Private Limited )
Titan Engineering & Automation Limited
TEAL USA Inc. (100% Subsidiary of Titan Engineering & Automation Limited)
TCL Watches Switzerland A G (Formerly Favre Leuba A G, Switzerland) (liquidated w.e.f. 21st March 2024)
Titan Holdings International FZCO
Titan Global Retail L.L.C (100% Subsidiary of Titan Holdings International FZCO)
Titan Watch Company Limited, Hong Kong (100% Subsidiary of Titan Holdings International FZCO)
Titan Commodity Trading Limited
TCL North America Inc.
Titan International QFZ LLC, Qatar (100% Subsidiary of Titan Holdings International FZCO)

Associate Company
Green Infra Wind Power Theni Limited

3. TCL Watches Switzerland AG (formely known as Favre Leuba AG) the wholly owned subsidary of the Company has been liquidated during the year.
4. During the quarter and year ended 31st March 2024, the Company sold gold-ingots aggregating ₹1,127 crores (previous quarter ended March 2023 ₹1,055 crores) and ₹3,940 crores (previous year ended March 2023 ₹2,208 crores) respectively to various customers dealing in bullion, which is disclosed as other operating revenues.During the quarter ended 31st December 2023, the Company sold gold-ingots aggregating ₹120 crores, which is disclosed as other operating revenues.
5. The Board had approved the Performance Based Stock Unit Scheme (PSU) to eligible employees in their meeting held in February 2023. Accordingly, grant letters have been issued to the eligible employees in May 2023, August 2023 and February 2024. During the quarter and year ended 31st March 2024, expense of ₹7 crores and ₹43 crores respectively have been recognised under Employee Benefits Expense towards PSUs. During the quarter ended 31st December 2023, expense of ₹13 crores have been recognised under Employee Benefits Expense towards PSUs.
The Company has formed the Titan Employee Stock Option Trust to give effect to the PSU scheme and the books of the Trust has been consolidated with the standalone financial statements of the Company. During the period, the Trust acquired 7,24,600 shares from secondary market for the purpose of implementation of the Scheme and is accounted as Treasury Share Reserve under Other Equity.
6. The above results of the Company have been audited by the statutory auditors and have issued an unqualified audit opinion on the same. The figure for the quarters ended 31st March 2024 and 31st March 2023 are the balancing figure between the audited figures of the full financial year and the unaudited year to date figure upto the third quarter of the respective financial years. Also, the figures upto the end of the third quarter were only reviewed and not subjected to audit.
7. The Board of Directors at its meeting held on 3rd May 2024 has recommended a dividend of ₹11 per equity share for the year ended 31st March 2024. The same is subject to shareholders' approval in the ensuing Annual General Meeting.
8. The standalone audited financial results of the Company for the quarter and year ended ended 31st March 2024 have been reviewed by the Audit Committee of the Board on 2nd May 2024 and approved by the Board of Directors at their meeting on 3rd May 2024.

for Titan Company Limited
C K VENKATARAMAN
Managing Director

Place: Bengaluru
Date: 3rd May 2024

TANISHQ | TITAN | fastrack move on | ZOYA | SKINN by TITAN | TITAN eyeplus


# ఈనాడు బిజినెస్

# రూ.25,000 కోట్ల పెట్టుబడులకు అవకాశం

- ఈవీ విడిభాగాల పరిశ్రమపై అంచనాలు
- బ్యాటరీ టెక్నాలజీ, ముడిపదార్థాలు, ఉత్పత్తి కీలకం
- 2030 నాటికి అనూహ్య మార్పులు

ఈనాడు - హైదరాబాద్

ద్విచక్ర వాహనాలు, బస్సులు మనదేశంలో ఈవీ (విద్యుత్తు వాహన) పరిశ్రమకు చోదక శక్తిగా మారుతున్నాయి. కాలుష్యాన్ని అరికట్టడంతో పాటు చమురు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకునేందుకు మనదేశం ఎంత త్వరగా విద్యుత్తు వాహనాల వైపు మళ్లితే, అంత మంచిదనే అభిప్రాయం విధాన నిర్ణేతల్లో ఉంది. ఇందు కోసం 2017-18 నుంచి ప్రయత్నాలు జరుగుతున్నా, ఇప్పుడు ఈ మార్పు వేగవంతం అవుతోంది. విద్యుత్తు వాహనాలకు అవసరమైన మోటార్లు, బ్యాటరీలు, ఇతర విడిభాగాల ఉత్పత్తి, లభ్యత మనదేశంలో పెరుగుతోంది. ప్రస్తుతం వీటిని చైనా నుంచి అధికంగా దిగుమతి చేసుకుంటున్నా, నెమ్మదిగా విడిభాగాలను ఇక్కడే ఉత్పత్తి చేసేందుకు అనువైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఎన్నో సంస్థలు యూనిట్లు నెలకొల్పుతున్నాయి. వచ్చే కొన్నేళ్లలో ఈవీ విడిభాగాల పరిశ్రమ పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తుందని సంబంధిత వర్గాలు భావిస్తున్నాయి. వచ్చే 3 నుంచి 4 ఏళ్లలో ఈవీ విడిభాగాల పరిశ్రమ



రూ.25,000 కోట్ల మేరకు కొత్త పెట్టుబడులను సంపాదిస్తుందని ఇక్రా లిమిటెడ్ తాజా నివేదికలో అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం, విద్యుత్తు వాహనాల విధానం, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న రాయితీలు కూడా ఈ పరిశ్రమ విస్తరణకు వీలుకల్పిస్తాయని వివరించింది.

## ధరలు అందుబాటులోకి వస్తున్నందునే

ద్విచక్ర వాహనాల వినియోగదార్లు విద్యుత్తు మోడళ్లు కొనుగోలు చేయడం పెరుగుతోంది. విద్యుత్తు ద్విచక్ర వాహనాల ధరలు ఇప్పుడిప్పుడే పెట్రోలు స్కూటర్ల ధరలకు దగ్గరగా రావడం ఇందుకు నేపథ్యం. వచ్చే ఏడాది, రెండేళ్లలో విద్యుత్తు స్కూటర్ల ధరలు ఇంకా తగ్గే అవకాశం ఉందని, ఛార్జింగ్ సదుపాయాలు విస్తరించడమూ కలిసొస్తోందని స్థానిక ఎలక్ట్రిక్ వాహనాల అసెంబ్లింగ్ సంస్థ ప్రతినిధి ఒకరు వివరించారు. నాలుగైదేళ్ల తర్వాత చూస్తే.. పెట్రోలు స్కూటర్ కొనుగోలు ధర, దాని నిర్వహణ ఖర్చులే విద్యుత్తు వాహనాలతో పోలిస్తే ఎక్కువగా ఉంటాయనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. టెక్నాలజీ స్థిరీకరణతో పాటు విద్యుత్తు మోటార్లు, బ్యాటరీలు, ప్యానెళ్లు, ఇతర విడిభాగాలు ఉత్పత్తి చేసే దేశీయ సంస్థల సంఖ్య పెరుగుతున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం విద్యుత్తు ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోలు, బస్సుల వైపు కొనుగోలుదార్లు అధికంగా మొగ్గు చూపుతున్నారు. నెమ్మదిగా ఇటువంటి పరిస్థితే కార్ల విభాగంలోనూ కనిపిస్తుందన్నది సంబంధిత వర్గాల అంచనా.

## బ్యాటరీయే కీలకం

విద్యుత్తు వాహనాలకు సంబంధించి అత్యంత క్లిష్టమైనది, కష్టమైనది బ్యాటరీ సాంకేతిక పరిజ్ఞానమే. ట్రాక్షన్ మోటార్లు, కంట్రోల్ యూనిట్లు, బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వంటివీ ముఖ్యమే. విద్యుత్తు వాహన ధరలో బ్యాటరీ ఖరీదే 30- 40% ఉంటోంది. ప్రస్తుతం బ్యాటరీలను అధికంగా దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. విద్యుత్తు వాహనాల బ్యాటరీలను దేశీయంగా అధికంగా ఉత్పత్తి చేయడం మొదలైతే, వీటి ధరలు దిగివచ్చి, విద్యుత్తు వాహనాల ధరలూ అందుబాటులోకి వస్తాయి. బ్యాటరీల తయారీపై పలు సంస్థలు దృష్టి సారిస్తున్నాయి. కొత్త యూనిట్లను స్థాపిస్తున్నాయి. విద్యుత్తు వాహనాల అమ్మకాలు పెరిగే కొద్దీ బ్యాటరీల అమ్మకాలూ అధికమవుతాయి. 2030 నాటికి దేశీయ మార్కెట్లో 60 గిగావాట్ల ఈవీ బ్యాటరీలకు డిమాండ్ ఉంటుందన్నది అంచనా. విద్యుత్తు ద్విచక్ర వాహనాలకు అవసరమైన విడిభాగాల పరిశ్రమ టర్నోవర్ రూ.1 లక్ష కోట్లకు మించుతుందనీ పేర్కొంటున్నారు. 2030 నాటికి ద్విచక్ర వాహనాల్లో 25%, బస్సులు- కార్లలో 15% విద్యుత్తుతో నడిచేవే ఉంటాయని ఇక్రా పేర్కొంది.

## సవాళ్లున్నాయ్

ఈ విషయంలో కొన్ని సవాళ్లు కూడా కనిపిస్తున్నాయి. బ్యాటరీ తయారీ అత్యంత క్లిష్టమైన విషయం. సొంతంగా బ్యాటరీ ఉత్పత్తి యూనిట్లు ఏర్పాటు చేయడం, అందుకు అనువైన పరిస్థితులు కల్పించడం ఎంతో కష్టమైన, ఎక్కువ సమయం పట్టే వ్యవహారం. అధిక పెట్టుబడి, సాంకేతిక పరిజ్ఞానం, ముడి పదార్థాల లభ్యత ఈ విషయంలో ఎదురయ్యే సవాళ్లు. అందుకే బ్యాటరీల కోసం దిగుమతులపై ఆధారపడుతున్నాం. ఈ సవాళ్లను సమర్థంగా అధిగమించగలిగితే మనదేశంలో ఈవీ పరిశ్రమ శరవేగంగా విస్తరించే అవకాశం కలుగుతుంది.


## అంతరిక్ష కార్యకలాపాలకు నిధులు

- ఇంటిపై సౌర విద్యుత్తు ప్రాజెక్టులకూ
- ఏడీబీ సుముఖత

దిల్లీ: మనదేశంలో అంతరిక్ష రంగంలో కార్యకలాపాలు సాగిస్తున్న సంస్థలకు నిధులు సమకూర్చడానికి ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) సుముఖంగా ఉంది. పర్యావరణ పరిరక్షణతో పాటు అంతరిక్ష శాస్త్ర పరిజ్ఞానానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఏడీబీ ఉపాధ్యక్షుడు భార్గవ్ దాస్‌గుప్తా వివరించారు. ఆసియా పసిఫిక్ ప్రాంత దేశాల్లో ఉపగ్రహ ప్రయోగాలకు సంబంధించిన కొన్ని ప్రాజెక్టులకు ఇప్పటికే నిధులు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. ఇదేవిధంగా భారత అంతరిక్ష రంగానికి నిధులు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అంతరిక్ష రంగంలో కొన్ని భారతీయ అంకుర సంస్థలు క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న అంశాన్ని తాము పరిగణనలోకి తీసుకుంటున్నామని అన్నారు. ఉపగ్రహాలు, రాకెట్ల తయారీ కార్యకలాపాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో అంతరిక్ష విధానానికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొన్ని మార్పులు తీసుకువచ్చింది. దీంతో పాటు భారతదేశంలో రూఫ్ టాప్ సోలార్ ప్రాజెక్టులు, పంప్ హైడ్రో, బ్యాటరీ స్టోరేజీ, సోలార్ పవర్ ప్రాజెక్టుల విభాగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఎంతో ఆసక్తికరంగా ఉన్నాయని దాస్‌గుప్తా పేర్కొన్నారు. ఈ విభాగాల్లో ఎన్ని ప్రాజెక్టులకు తాము నిధులు అందించగలమనే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

## క్యాపిటా ల్యాండ్‌కు హైదరాబాద్‌లో 25 లక్షల చ.అ. కార్యాలయ స్థలం

ఫినిక్స్ గ్రూపుతో ఒప్పందం



హైదరాబాద్: స్థిరాస్తి సేవల సంస్థ ఫినిక్స్ గ్రూపు, హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ సమీపంలో నిర్మిస్తున్న 25 లక్షల చదరపు అడుగుల వాణిజ్య భవనాన్ని కేపిటా ల్యాండ్ ఇండియా ట్రస్ట్ అనే సంస్థ కొనుగోలు చేయనుంది. ఈ మేరకు ఒప్పందం చేసుకున్నట్లు కేపిటా ల్యాండ్ వెల్లడించింది. త్వరలో నిర్మాణం పూర్తికానున్న ఈ భవనం కోసం ఫినిక్స్‌కు 'ఫార్వర్డ్ పర్చేజ్ అగ్రిమెంట్' కింద రూ.215 కోట్లు సమకూర్చనున్నట్లు పేర్కొంది. ఈ భవనం కొనుగోలుతో హైదరాబాద్‌లో ఎంతో ముఖ్యమైన స్థిరాస్తిని సొంతం చేసుకునే అవకాశం తమకు లభిస్తోందని కేపిటా ల్యాండ్ సీఈఓ సంజీవ్ దాస్‌గుప్తా తెలిపారు. హైదరాబాద్‌లో వాణిజ్య స్థలానికి విదేశీ కంపెనీల నుంచి ఎంతో అధిక డిమాండ్ ఉందని వివరించారు. సింగపూర్ దేశానికి చెందిన ఈ సంస్థ మనదేశంలో 2 కోట్ల చదరపు అడుగులకు పైగా నిర్మాణ స్థలం గల 10 ఐటీ పార్కులు, మూడు పారిశ్రామిక మండళ్లు, ఒక లాజిస్టిక్ పార్కు, నాలుగు డేటా సెంటర్లు నిర్వహిస్తోంది.

## ఎంఆర్ఎఫ్ తుది డివిడెండ్ రూ.194

దిల్లీ: టైర్ల తయారీ సంస్థ ఎంఆర్ఎఫ్, మార్చి త్రైమాసికంలో రూ.396 కోట్ల ఏకీకృత నికరలాభాన్ని నమోదు చేసింది. 2022-23 ఇదే త్రైమాసిక లాభం రూ.341 కోట్లతో పోలిస్తే ఇది 16% అధికం. కార్యకలాపాల ఆదాయం రూ.5842 కోట్ల నుంచి రూ.6349 కోట్లకు పెరిగింది.

✦ 2023-24 పూర్తి ఆర్థిక సంవత్సరానికి ఎంఆర్ఎఫ్ నికరలాభం రూ.2081 కోట్లకు చేరింది. 2022-23 నికరలాభం రూ.769 కోట్లతో పోలిస్తే, ఇది రెట్టింపు కంటే అధికం. కార్యకలాపాల ఆదాయం కూడా రూ.23,008 కోట్ల నుంచి రూ.25,169 కోట్లకు వృద్ధి చెందింది.

✦ రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతి షేరుకు రూ.194 చొప్పున తుది డివిడెండ్ ఇవ్వాలని బోర్డు సిఫారసు చేసింది. ఇప్పటికే మధ్యంతర డివిడెండ్లుగా రెండు సార్లు రూ.3 చొప్పున సంస్థ అందించింది. అంటే గత ఆర్థిక సంవత్సరం మొత్తంమీద రూ.200 డివిడెండ్ వాటాదార్లకు లభించిందన్న మాట.

## 39% తగ్గిన అదానీ గ్రీన్ ఎనర్జీ లాభం



దిల్లీ: అదానీ గ్రూప్‌నకు చెందిన అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఏజీఈఎల్), మార్చి త్రైమాసికంలో రూ.310 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ప్రకటించింది. 2022-23 ఇదే కాల లాభం రూ.507 కోట్లతో పోలిస్తే ఇది 38.85% తక్కువ. ఇదే సమయంలో సంస్థ మొత్తం ఆదాయమూ రూ.2977 కోట్ల నుంచి రూ.2806 కోట్లకు తగ్గింది. వ్యయాలు మాత్రం రూ.2053 కోట్ల నుంచి రూ.2379 కోట్లకు పెరిగాయి.

చిత్రావతి నదిపై పీఎస్‌పీ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభం: తొలిసారిగా హైడ్రో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ (పీఎస్‌పీ) నిర్మాణాన్ని చిత్రావతి నదిపై చేపట్టామని, ఈ పనులు ప్రారంభించినట్లు ఏజీఈఎల్ తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సత్యసాయి జిల్లాలోని పెద్దకోట్ల వద్ద ఈ నిర్మాణం చేపడుతున్నారు. ప్రస్తుతం ఉన్న రిజర్వాయర్‌ను లోయర్ రిజర్వాయర్‌గా వినియోగించుకుంటామని, ఎగువ ప్రాంతంలో మరో రిజర్వాయర్ నిర్మాణం చేపడుతున్నట్లు వివరించింది. ఈ ప్రాజెక్టు సామర్థ్యం 500 మెగావాట్లని, రోజుకు 6.2 గంటల జనరేషన్ ఉండొచ్చని పేర్కొంది.

## కొత్త పల్సర్ ఎన్ఎస్400జెడ్

### ధర రూ.1.85 లక్షలు



ఈనాడు, హైదరాబాద్: యువతను ఆకట్టుకునే లక్ష్యంతో ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ బజాజ్ ఆటో సరికొత్త పల్సర్ ఎన్ఎస్400జెడ్ ను విపణిలోకి శుక్రవారం విడుదల చేసింది. దీని పరిచయ ధర రూ.1.85 లక్షలు (ఎక్స్ షోరూం)గా పేర్కొంది. రూ.5,000 చెల్లించి, ఈ బైకును బుక్ చేసుకోవచ్చని, జూన్ మొదటి వారం నుంచి డెలివరీ ప్రారంభిస్తామని సంస్థ తెలిపింది. ప్రస్తుత ధర ఒక నెలపాటు అమల్లో ఉంటుందని బజాజ్ ఆటో మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ బజాజ్ అన్నారు. ఈ కొత్త పల్సర్‌లో 373 సీసీ సింగిల్ సిలిండర్ ఇంజిన్ ఉంది. గరిష్ఠంగా 8,800 ఆర్‌పీఎం వద్ద 40 బీహెచ్‌పీ శక్తిని, 6,500 ఆర్‌పీఎం వద్ద 35ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఆరు గేర్లతో వస్తున్న ఈ బైక్ గరిష్ఠ వేగం 154 కిలోమీటర్లని కంపెనీ పేర్కొంది. మొత్తం నాలుగు రంగుల్లో లభించనుంది.

✦ ట్రయంఫ్ స్పీడ్ 400, కేటీఎం 390 డ్యూక్‌తో పాటు త్వరలో రాబోతున్న రాయల్ ఎన్‌ఫీల్డ్ గెరిల్లా 450తో పల్సర్ ఎన్ఎస్400జెడ్ పోటీ పడుతుందని భావిస్తున్నారు.

వచ్చే నెలలో సీఎన్‌జీ బైక్: సీఎన్‌జీతో నడిచే మోటార్‌సైకిల్‌ను తీసుకొస్తున్నట్లు గతంలోనే బజాజ్ పేర్కొంది. దీనిని జూన్ 18న ఆవిష్కరిస్తున్నట్లు రాజీవ్ బజాజ్ తెలిపారు. ఇది ప్రపంచంలోనే తొలి సీఎన్‌జీ బైకుగా సంస్థ వెల్లడించింది.

## సిగ్నిటీ టెక్నాలజీస్ వాటాదార్లకు 'కోఫోర్జ్' ఓపెన్ ఆఫర్

ఈనాడు, హైదరాబాద్: సిగ్నిటీ టెక్నాలజీస్‌లో 54% వాటా కొంటున్న కోఫోర్జ్ లిమిటెడ్, ఇప్పుడు ఆ సంస్థ వాటాదార్లకు 'ఓపెన్ ఆఫర్' జారీ చేసింది. దీని ప్రకారం 71,62,210 షేర్లను సిగ్నిటీ వాటాదార్ల నుంచి కొనుగోలు చేయడానికి కోఫోర్జ్ ముందుకొచ్చింది. ఒక్కో షేరుకు రూ.1415 ధర నిర్ణయించింది. దీనికి సిద్ధమైన రిటైల్ వాటాదార్లు తమ షేర్లను ఓపెన్ ఆఫర్ ప్రక్రియలో కోఫోర్జ్ లిమిటెడ్‌కు విక్రయించే అవకాశం ఉంటుంది. ఓపెన్ ఆఫర్ ఎప్పుడు ప్రారంభం అవుతుంది, ఎప్పుడు ముగుస్తుంది.. అనే విషయాలు ఇంకా వెల్లడి కాలేదు. త్వరలో ఈ షెడ్యూలు విడుదల అవుతుంది. ఈ ప్రక్రియకు ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ మేనేజర్‌గా వ్యవహరిస్తుంది.

## బ్రిటానియా డివిడెండ్ రూ.73.50


దిల్లీ: బ్రిటానియా ఇండస్ట్రీస్, మార్చి త్రైమాసికంలో రూ.536.61 కోట్ల ఏకీకృత నికరలాభాన్ని ప్రకటించింది. 2022-23 ఇదే కాల లాభం రూ.557.60 కోట్ల కంటే ఇది తక్కువే. ఇదే సమయంలో కార్యకలాపాల ఆదాయం రూ.4023.18 కోట్ల నుంచి 1.14% పెరిగి రూ.4069.36 కోట్లకు చేరింది. 2023-24 పూర్తి ఆర్థిక సంవత్సరానికి నికర లాభం రూ.2134.22 కోట్లుగా ఉంది. 2022-23 లాభం రూ.2316.32 కోట్లతో పోలిస్తే, ఇది 7.76% తక్కువ. రూ.1 ముఖ విలువ కలిగిన ప్రతి షేరుకు రూ.73.50 చొప్పున డివిడెండ్ ఇవ్వాలని కంపెనీ ప్రతిపాదించింది.

### కోడి గుడ్లు

4న ఫారం వద్ద రైతు అమ్మకం ధరలు (నెక్) (100కు రూపాయలలో)

| | |
|---|---|
| హైదరాబాద్ | 445 |
| వరంగల్ | 447 |
| విజయవాడ | 450 |
| గోదావరి | 450 |
| విశాఖపట్నం | 460 |
| చిత్తూరు | 523 |

## నరేశ్ గోయల్‌కు బెయిల్ ఇవ్వొద్దు.. ఈడీ



దిల్లీ: మనీ లాండరింగ్ కేసులో విచారణ ఎదుర్కొంటున్న జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేశ్ గోయల్, వైద్య ప్రాతిపదికన మధ్యంతర బెయిల్ కోరడాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) శుక్రవారం వ్యతిరేకించింది. ఆయన ప్రైవేట్ హాస్పిటల్‌లో ఉండటాన్ని నెల రోజుల పాటు పొడిగించొచ్చని పేర్కొంది. నరేశ్ గోయల్, ఆయన భార్య అనితా గోయల్ ప్రస్తుతం క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. మానవతా దృక్పథంతో తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాల్సిందిగా గోయల్ ముంబయి హైకోర్టును కోరారు. దీనిపై మే 6న ఆదేశాలు జారీ చేస్తామని జస్టిస్ ఎన్‌జే జమాదర్ వెల్లడించారు. గోయల్‌కు బెయిల్‌ను ఫిబ్రవరిలో ప్రత్యేక కోర్టు తిరస్కరించింది. అయితే వైద్య చికిత్స కోసం నచ్చిన ప్రైవేట్ హాస్పిటల్‌లో ఆయన చేరేందుకు అనుమతి ఇచ్చింది. గత వారం మధ్యంతర బెయిల్ కోరుతూ మరోసారి గోయల్ హైకోర్టును ఆశ్రయించారు.

## ఏడు అదానీ కంపెనీలకు సెబీ షోకాజ్ నోటీసు

దిల్లీ: లిస్టింగ్ నిబంధనలను పాటించకపోవడం, పార్టీ లావాదేవీలకు సంబంధించిన ఉల్లంఘనల ఆరోపణలతో ఏడు అదానీ గ్రూప్ సంస్థలు సెబీ షోకాజ్ నోటీసులు అందుకున్నాయి. నోటీసులు అందుకున్న కంపెనీల్లో అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ గ్రీన్, అదానీ పోర్ట్స్, అదానీ పవర్, అదానీ ఎనర్జీ, అదానీ టోటల్ గ్యాస్, అదానీ విల్మర్ ఉన్నాయి. జనవరి-మార్చి త్రైమాసిక ఫలితాల్లో ఈ అంశాన్ని కంపెనీలు పేర్కొన్నాయి.

## అమెరికాకు డాక్టర్ రెడ్డీస్ ఔషధం

ఈనాడు, హైదరాబాద్: పలు రకాల బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లకు చికిత్సలో వినియోగించే ఒక జనరిక్ మందును అమెరికా మార్కెట్లో డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ విడుదల చేసింది. డాక్సీసైక్లిన్ 40 ఎంజీ అనే ఈ మందును యూఎస్‌లో విడుదల చేయటానికి అమెరికా ఔషధ నియంత్రణ సంస్థ (యూఎస్ఎఫ్‌డీఏ) అనుమతి ఇచ్చినట్లు డాక్టర్ రెడ్డీస్ పేర్కొంది. ఒరాసియా కేప్సూల్స్ (40 ఎంజీ) అనే బ్రాండుకు ఇది జనరిక్ ఔషధం.

## 27% తగ్గిన టాటా టెక్ లాభం

దిల్లీ: టాటా గ్రూప్ సంస్థ టాటా టెక్నాలజీస్, మార్చి త్రైమాసికంలో రూ.157.24 కోట్ల ఏకీకృత నికరలాభాన్ని ప్రకటించింది. 2022-23 ఇదే కాల లాభం రూ.216.56 కోట్లతో పోలిస్తే, ఇది 27% తక్కువ. అక్టోబరు-డిసెంబరు త్రైమాసిక లాభం రూ.170.22 కోట్ల కంటే ఇది తక్కువ. ఇదే సమయంలో ఆదాయం కూడా రూ.1402.39 కోట్ల నుంచి 7.22% తగ్గి రూ.1301.05 కోట్లకు పరిమితమైంది. ప్రతి షేరుకు మధ్యంతర డివిడెండ్ కింద రూ.10.05 ఇవ్వాలని డైరెక్టర్ల బోర్డు ప్రతిపాదించింది.

## టైటన్ లాభం రూ.771 కోట్లు

దిల్లీ: టైటన్ కంపెనీ మార్చి త్రైమాసికంలో రూ.771 కోట్ల నికరలాభాన్ని నమోదు చేసింది. 2022-23 ఇదే కాల లాభం రూ.736 కోట్ల కంటే ఇది 5% అధికం. ఇదే సమయంలో మొత్తం ఆదాయం రూ.9419 కోట్ల నుంచి రూ.11,472 కోట్లకు పెరిగింది. 2023-24 పూర్తి ఆర్థిక సంవత్సరానికి కంపెనీ లాభం రూ.3496 కోట్లకు పెరిగింది. 2022-23లో ఈ మొత్తం రూ.3274 కోట్లు మాత్రమే. మొత్తం ఆదాయం కూడా రూ.38,675 కోట్ల నుంచి రూ.47,501 కోట్లకు పెరిగింది.

### జనవరి- మార్చి త్రైమాసిక ఫలితాలు (రూ.కోట్లలో)

| కంపెనీ | నికర లాభం/(నష్టం) 2023-24 | నికర లాభం/(నష్టం) 2022-23 | మొత్తం ఆదాయం 2023-24 | మొత్తం ఆదాయం 2022-23 |
|---|---|---|---|---|
| రేమండ్ | 229 | 194 | 2688 | 2192 |
| ఫస్ట్‌సోర్స్ సొల్యూషన్స్ | 133.5 | 141.3 | 1669 | 1556 |
| ఐనాక్స్ విండ్ | 36.72 | (119.04) | 563.07 | 193.83 |

## టెస్లా పవర్‌పై టెస్లా దావా



దిల్లీ: భారత్‌కు చెందిన ఒక కంపెనీ తమ పేరును వినియోగిస్తూ, వినియోగదారుల్లో గందరగోళ సృష్టిస్తోందని ఆరోపిస్తూ, దిల్లీ హైకోర్టులో అమెరికా విద్యుత్ వాహన (ఈవీ) దిగ్గజం టెస్లా దావా వేసింది. గురుగ్రామ్‌కు చెందిన టెస్లా పవర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తమ ట్రేడ్ మార్కును ఉపయోగిస్తోందని టెస్లా పేర్కొంది. దీనికి ప్రతిస్పందించాలని టెస్లా పవర్‌కు దిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. టెస్లా ట్రేడ్ మార్కుతో ఈవీ (విద్యుత్తు వాహన) ఉత్పత్తులకు సంబంధించిన ప్రచార ప్రకటనలు చేయకూడదని టెస్లా పవర్‌పై కోర్టు ఈనెల 22 వరకు నిషేధం విధించింది. అప్పుడు మళ్లీ విచారణ జరుపుతామంది. కేసు విచారణ సందర్భంగా టెస్లా తన వాదనలు వినిపిస్తూ.. భారత్‌లో తమ బ్రాండు పేరును వినియోగించడం ద్వారా టెస్లా పవర్ తమ వ్యాపార ప్రయోజనాలకు హాని కలిగిస్తోందని పేర్కొంది. తమ ట్రేడ్‌మార్క్ పేరును ఉపయోగించడమే కాకుండా, ఈవీ కంపెనీగా ప్రచారం చేసుకుంటోందని, బ్యాటరీలనూ ఎగుమతి చేస్తోందని కోర్టుకు వివరించింది. అందువల్ల తమ బ్రాండు పేరును వినియోగించకుండా తక్షణ చర్య తీసుకోవాల్సిందిగా కోరింది. దీనిపై కోర్టు స్పందిస్తూ.. ఇందులో తక్షణ చర్యలు తీసుకోవాల్సినంత అత్యవసర పరిస్థితులేమీ లేవని తెలిపింది. నాలుగేళ్లుగా టెస్లా పవర్ తన వ్యాపారాన్ని నిర్వహిస్తోందని, ఇప్పటికిప్పుడే మూసివేయాలని ఆదేశించలేమని పేర్కొంది. టెస్లా పవర్ తన వాదన వినిపిస్తూ, తాము ఈవీ బ్యాటరీలను తయారు చేయడం లేదని, సంప్రదాయ వాహనాలు, ఇన్వర్టర్లలో ఉపయోగించే యాసిడ్ బ్యాటరీలనే విక్రయిస్తున్నట్లు తెలియజేసింది.

## యాపిల్ ఆదాయాల్లో రెండంకెల వృద్ధి

దిల్లీ: భారతదేశంలో మార్చి త్రైమాసికంలో రికార్డు ఆదాయాన్ని నమోదుచేసినట్లు అమెరికా దిగ్గజ సంస్థ యాపిల్ ప్రకటించింది. యాపిల్ ఇండియా పనితీరును కంపెనీ సీఈఓ టిమ్ కుక్ ప్రశంసించారు. బలమైన రెండంకెల వృద్ధి నమోదు చేయడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా చూస్తే జనవరి-మార్చిలో యాపిల్ సంస్థ ఆదాయం 4% తగ్గితే, భారత్‌లో ఇంతగా రాణించడం గమనార్హం. డెవలపర్ నుంచి మార్కెట్ కార్యకలాపాల వరకు మొత్తం వ్యవస్థను మెరుగుపరచడంపై పని చేస్తున్నట్లు కుక్ పేర్కొన్నారు. డజనుకు పైగా దేశాలు, ప్రాంతాల్లో కంపెనీ రికార్డు ఆదాయాలను సాధించింది.

✦ మార్చి త్రైమాసికంలో అంతర్జాతీయంగా యాపిల్ 90.8 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని నమోదుచేసింది. 2023 ఇదే త్రైమాసిక ఆదాయంతో పోలిస్తే ఈసారి 4 శాతం తగ్గింది. ఐఫోన్ విక్రయాలు 10.4 శాతం తగ్గి 45.9 బి.డాలర్లకు చేరాయి. ఈ సందర్భంగా రికార్డు స్థాయిలో 110 బి.డాలర్ల షేర్ల బైబ్యాక్‌ను సంస్థ ప్రకటించింది.

## గరిష్ఠాల నుంచి వెనక్కి

సమీక్ష



సెన్సెక్స్ ▼733 73878 | నిఫ్టీ ▼172 22476

సూచీల గరిష్ఠ స్థాయుల్లో అమ్మకాలు వెల్లువెత్తడంతో శుక్రవారం సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో ముగిశాయి. టెలికాం, యంత్ర పరికరాలు, టెక్ షేర్లు డీలాపడటంతో సెన్సెక్స్ 74,000 పాయింట్ల దిగువకు చేరింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్ అండ్ టీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు మార్కెట్ల క్షీణతకు కారణమయ్యాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి పైసా తగ్గి 83.45 వద్ద ముగిసింది. బ్యారెల్ ముడిచమురు 0.06% తగ్గి 83.62 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మదుపర్ల సంపదగా పరిగణించే బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.2.25 లక్షల కోట్లు తగ్గి రూ.406.24 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 75,017.82 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ప్రారంభ ట్రేడింగ్‌లో 75,095.18 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ, అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకుంది. చివరకు 732.96 పాయింట్ల నష్టంతో 73,878.15 వద్ద ముగిసింది. నిఫ్టీ 172.35 పాయింట్లు కోల్పోయి 22,475.85 దగ్గర స్థిరపడింది.

✦ రుణాల మంజూరుపై ఆర్‌బీఐ ఆంక్షలు ఎత్తివేయడంతో బజాజ్ ఫైనాన్స్ షేరు ఇంట్రాడేలో 7.50% దూసుకెళ్లి రూ.7,400 వద్ద గరిష్ఠాన్ని తాకింది. అమ్మకాల ఒత్తిడితో చివరకు 0.75% లాభంతో రూ.6,932.80 దగ్గర స్థిరపడింది.

✦ సెన్సెక్స్ 30 షేర్లలో 24 నష్టపోయాయి. ఎల్ అండ్ టీ 2.74%, మారుతీ 2.37%, భారతీ ఎయిర్‌టెల్ 2.25%, నెస్లే 2.22%, రిలయన్స్ 2.17%, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ 1.94%, కోటక్ బ్యాంక్ 1.81%, అల్ట్రాటెక్ 1.65%, ఏషియన్ పెయింట్స్ 1.56%, ఇండస్‌ఇండ్ బ్యాంక్ 1.53%, టాటా మోటార్స్ 1.38%, టెక్ మహీంద్రా 1.36% నీరసించాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎం అండ్ ఎం, ఎస్‌బీఐ 0.75% వరకు లాభపడ్డాయి.

✦ తగ్గిన ఫారెక్స్ నిల్వలు: ఏప్రిల్ 26తో ముగిసిన వారానికి మన విదేశీ మారకపు (ఫారెక్స్) నిల్వలు 2.41 బి.డాలర్లు (దాదాపు రూ.20,000 కోట్లు) తగ్గి 637.92 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.52.94 లక్షల కోట్ల)కు పరిమితమయ్యాయని ఆర్‌బీఐ పేర్కొంది.

✦ టీబీఓ టెక్ ఐపీఓ మే 8న ప్రారంభమై 10న ముగియనుంది. ధరల శ్రేణిగా రూ.875- 920 ను నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద కంపెనీ రూ.1,550 కోట్లు సమీకరించనుంది. రిటైల్ మదుపర్లు కనీసం 16 షేర్లకు దరఖాస్తు చేసుకోవాలి.

✦ గృహోపకరణాలు తయారు చేసే ఎస్ఎంఈ సంస్థ సాయి స్వామి మెటల్స్ అండ్ అలాయ్స్, రూ.15 కోట్ల సమీకరణ నిమిత్తం ఐపీఓకు రాగా, మొత్తం 543 రెట్ల స్పందన లభించింది. ఇష్యూలో భాగంగా 23,72,000 షేర్లను ఆఫర్ చేయగా, 128.98 కోట్ల షేర్లకు బిడ్లు వచ్చాయి. రిటైల్ విభాగంలో 533 రెట్లు, నాన్-రిటైల్‌లో 538 రెట్ల స్పందన నమోదైంది.

✦ యెస్ బ్యాంక్‌లో 1.98% వాటాకు సమానమైన 59.40 కోట్ల షేర్లను రూ.1,441 కోట్లకు కార్లైల్ గ్రూప్ విక్రయించింది. అనుబంధ సంస్థలు సీఏ బాస్క్ ఇన్వెస్ట్‌మెంట్ ద్వారా ఈ లావాదేవీ జరిపింది. ఈ విక్రయం తర్వాత యెస్ బ్యాంక్‌లో కార్లైల్ గ్రూప్ వాటా 9.11% నుంచి 7.13 శాతానికి తగ్గింది.

**నేటి బోర్డు సమావేశాలు:** కోటక్ బ్యాంక్, డీమార్ట్, ఐడీబీఐ బ్యాంక్, ఎం అండ్ ఎం ఫైనాన్షియల్, నాగార్జున ఫెర్టిలైజర్స్, జెన్ టెక్నాలజీస్


**స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా లిమిటెడ్**
మన భూగ్రహాన్ని పటిష్టపరుస్తున్నది
CIN: L74100TG1999PLC031191
నమోదిత కార్యాలయం: డోర్ నెం.1-65/కె/60, అభిస్ హిరణ్య, 1వ అంతస్తు, కావూరి హిల్స్, హైదరాబాద్-500081, ఫోన్: +91-40-23403725 ఫ్యాక్స్: +91-40-23413267, వెబ్‌సైట్: www.seil.co.in ఇమెయిల్: info@seil.co.in,
31-03-2024తో ముగిసిన త్రైమాసిక మరియు వార్షిక కాలానికి ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల సంగ్రహం
(రూ. లక్షల్లో ఇపిఎస్ మినహా)

| వివరాలు | 31-04-2024తో ముగిసిన మూడు నెలలు (ఆడిట్ అయినవి) | 31-03-2023తో ముగిసిన మూడు నెలలు (ఆడిట్ అయినవి) | 31-12-2023తో ముగిసిన మూడు నెలలు (ఆడిట్ కానివి) | 31-3-2024తో ముగిసిన సంవత్సరం (ఆడిట్ అయినవి) | 31-3-2023తో ముగిసిన సంవత్సరం (ఆడిట్ అయినవి) |
|---|---|---|---|---|---|
| 1. కార్యకలాపాల నుండి మొత్తము ఆదాయం | 31215.33 | 39821.96 | 25631.63 | 108917.09 | 138832.81 |
| 2. సదరు వ్యవధికి నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు #) | 1013.78 | (1207.95) | 20.94 | 127.14 | (2832.35) |
| 3. పన్నుకు ముందు వ్యవధికి నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తర్వాత#) | 1013.78 | (1207.95) | 20.94 | 127.14 | (2832.35) |
| 4. పన్ను తర్వాత వ్యవధికి నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తర్వాత #) | 1975.23 | (4260.70) | 20.94 | 1088.59 | (5885.11) |
| 5. సదరు వ్యవధికి మొత్తము సమగ్ర ఆదాయం (సదరు వ్యవధికి (పన్ను తర్వాత) లాభం/(నష్టం)తోపాటు మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత)) | 1955.60 | (4258.77) | 20.94 | 1068.96 | (5883.17) |
| 6. చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం | 11976.33 | 10396.12 | 11866.33 | 11976.33 | 10396.12 |
| 7. రిజర్వులు (రివాల్యుయేషన్ రిజర్వ్ మినహా) | 33362.90 | 20506.12 | 27416.30 | 33362.90 | 20506.12 |
| 8. సెక్యూరిటీల ప్రీమియం ఖాతా | 34421.03 | 22411.19 | 32705.03 | 34421.03 | 22411.19 |
| 9. నికర విలువ | 37800.00 | 23363.01 | 31743.40 | 37800.00 | 23363.01 |
| 10 చెల్లించిన రుణ మూలధనం/ బకాయి రుణం | 38173.69 | 29913.27 | 38352.89 | 38173.69 | 29913.27 |
| 11. విడిపించుకోదగిన బకాయి ఆధిక్యపు వాటాలు | 1860.88 | 1860.88 | 1860.88 | 1860.88 | 1860.88 |
| 12. రుణ ఈక్విటీ నిష్పత్తి | 0.57 | 0.58 | 0.62 | 0.57 | 0.58 |
| 13 వాటా ఒక్కింటికి ఆర్జనలు (ఒక్కొక్కటి రూ.1/-) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన కార్యకలాపాల కొరకు) | | | | | |
| 1. బేసిక్: | 0.17 | (0.52) | (0.00) | 0.09 | (0.71) |
| 2. డైల్యూటెడ్: | 0.17 | (0.52) | (0.00) | 0.09 | (0.71) |
| 14. మూలధన విమోచన నిధి | 55.04 | 55.04 | 55.04 | 55.04 | 55.04 |
| 15. డిబెంచర్ విమోచన నిధి | -- | -- | -- | -- | -- |
| 16. రుణ సేవా భర్తీ నిష్పత్తి | 1.60 | 0.56 | 1.30 | 1.04 | 0.77 |
| 17. వడ్డీ సేవా భర్తీ నిష్పత్తి | 1.60 | 0.80 | 1.30 | 1.27 | 0.92 |

గమనిక: సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వద్ద దాఖలు చేయబడిన త్రైమాసిక మరియు వార్షిక ఆర్థిక ఫలితాల వివరమైన ఫార్మేట్ పైనతెలిపిన సంగ్రహం. వార్షిక ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మేట్ స్టాక్ ఎక్స్ఛేంజీ వెబ్‌సైట్లు మరియు కంపెనీ వెబ్‌సైట్ www.seil.co.in నందు లభిస్తుంది.

బోర్డ్ ఉత్తర్వు మేరకు
స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా లిమిటెడ్ తరపున
సం/-
బి.సతీష్ కుమార్
మేనేజింగ్ డైరెక్టర్
DIN:00163676

ప్రదేశం: విశాఖపట్నం
తేది: 3-05-2024